***RELEASED FROM***
***CPI(M) state office***
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

# CPI(M) - CPI

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**
**తేది : 3 జనవరి 2019.**

## ఢిల్లీలో లాఠీచార్జిని ఖండిస్తూ రేపు రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపు

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ప్రత్యేక హోదా సాధన సమితి నాయకులు, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు, వామపక్ష కార్యకర్తలపై లాఠీచార్జి చేయడాన్ని సిపిఐ(యం), సిపిఐ రాష్ట్ర కమిటీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నాము.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజలకు నమ్మక ద్రోహం చేసింది. ప్రత్యేక హోదా లేదు, విభజన చట్టంలోని హామీలు నెరవేర్చలేదు, పార్లమెంటులో ప్రధాని ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదు. రాష్ట్ర విభజన వల్ల తలెత్తిన సమస్యలను పట్టించుకోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసగిస్తూనే ఉన్నాయి. కేంద్రం పక్షపాత ధోరణికి నిరసనగా నేడు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నాలో సంఘీభావంగా పాల్గొన్న సిపిఐ(యం), సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు పి.మధు, కె.రామకృష్ణలతోపాటు సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు సూర్యారావు, బండి చలపతి, రామన్న తదితరులను అరెస్టు చేశారు. పోలీసులు విచక్షణా రహితంగా చేసిన లాఠీచార్జిలో 10 మంది తీవ్రంగా గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కేంద్రం చట్టప్రకారం అమలు చేయాల్సిన విభజన హామీలను నెరవేర్చకుండా వాటిని అమలు చేయాలని శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నవారిపై లాఠీచార్జి చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. కేంద్ర ప్రభుత్వం బలవంతంగా తెలుగు ప్రజల నోళ్ళు నొక్కకుండా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజనన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాం. ఈ రోజు జరిగిన లాఠీచార్జిని ఖండిస్తూ రేపు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపిస్తున్నాం. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

**(వై.వెంకటేశ్వరరావు)**
సిపిఐ (యం)

**(జల్లి విల్సన్)**
సిపిఐ